ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.09.2024 మధ్యాహ్నం 1-10 గంటలు

ముఖ్యాంశాలు

1) సవరించిన కొత్త రిజిస్ట్రేషన్ విలువలు నవంబరు 1 వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

2) రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు హైదరాబాద్ లో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

3) హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఇళ్లను కూల్చి వే సి ఇబ్బందులకు గురి చేస్తోందని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ విమర్శించారు.

4) ఈ రోజు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**PONGULETI ON REGISTRATION CHARGES:**

నవంబరు 1 వ తేదీ నుంచి సవరించిన కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి రానున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భూముల మార్కెట్ విలువలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ......మార్కెట్ విలువలపై విమర్శలు తలెత్తకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఆయన నిన్న విలేకరులతో మాట్లాడుతూ.. విలువల పెంపు శాస్త్రీయంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. కాంట్రాక్టు ఏజెన్సీ ఇచ్చే నివేదికపైనే ఆధారపడకుండా , రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల నుంచి కూడా ప్రతిపాదనలనూ పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. ధరణిలో అపరిష్కృతంగా ఉన్న పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు.

DESK 11-38 AM

--------------------

**రాష్ట్రపతి:**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన కోసం రాష్ట్ర అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రేపు ఉదయం ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయం చేరుకున్న అనంతరం రాష్ట్రపతి నల్సార్ విశ్వ విద్యాలయంలో స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అక్కడ రాష్ట్రపతి స్నాతకోత్సవ ప్రసంగం చేస్తారు. బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటవుతున్న 8 రోజుల భారతీయ కళా మహోత్సవ్ ను రాష్ట్రపతి రేపు సాయంత్రం ప్రారంభిస్తారు. అస్సాం మరో ఏడు

ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక , సాంప్రదాయ కళా వైభవాన్ని ఈ మహోత్సవ్ లో ప్రదర్శిస్తారు. దాదాపు 4 వందల మంది కళాకారులు , చేతివృత్తుల నిపుణులు ఈ ఉత్సవంలో పాల్గొని, ఈశాన్య రాష్ట్రాల కళా వైభవాన్ని హైదరాబాద్ కు పరిచయం చేయనున్నారు. శనివారం సాయంత్రం జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ సహ్ 9 రాష్ట్రాల గవర్నర్లు , కేంద్ర సాంస్కృతిక శాఖ , ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి శాఖల మంత్రులు , ఉన్నతాధికారులు హాజరవుతారు. ఇందుకు సంబంధించి 8 రాష్ట్రాల ప్రత్యేక సాంస్కృతిక , కళా ప్రదర్శన కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. ----------MSL

--------------------------------

EETEAL RAJENDER ON HYDRA

రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో చేపట్టిన కూల్చివేతలతో పేద ప్రజలు ఇబ్బందుల పాలై వారికి కంటి మీద కునుకు లేకుండా ఉన్నారని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. కొంతమంది హైడ్రా బాధితులు ఈరోజు రాజేందర్‌ను కలిసి ..... అక్రమంగా తమ ఇళ్లను కూల్చివేసినట్టు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ... హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డి పాలన నిజాం పాలనను తలపిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని పేద ప్రజల తరుఫున ప్రభుత్వంతో తాము పోరాడతానని రాజేందర్ వారికి హామీ ఇచ్చారు.

DESK 12-03

-------------------------------------

**MALLU BHATTI AMERICA TOUR**

అమెరికా పర్యటనలో ఉన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు ఆస్ట్రియన్ కంపెనీ డోపెల్ మేయర్ స్టాల్‌ను సందర్శించారు. మైనింగ్ రంగంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన కన్వేయర్-బెల్ట్ టెక్నాలజీలో ఈ కంపెనీ ప్రత్యేకత కలిగింది. మైనింగ్ ప్రదేశం నుంచి బొగ్గును అత్యంత సమర్థవంతంగా ఇతర ప్రదేశాలకు తరలించగల కన్వేయర్ బెల్ట్ సాంకేతికత పతిజ్ఞానం నూతన ఆవిష్కరణలను, వివిధ దేశాల్లో డోపేల్ మేయర్ సంస్థ కార్యకలాపాల గురించి కంపెనీ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి బృందానికి వివరించారు.

MSL 12-50

--------------------------------

**JGL SILK VOICE BYTE:**

రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ ఉద్యానవన పంటల ద్వారా అధిక ఆదాయాన్ని సంపాదించుకోవచ్చని జగిత్యాల జిల్లా ఉద్యాన వన పంటల అధికారి దేవప్రసాద్ అమలు చేస్తున్న సిల్క్ సమగ్ర పథకా న్ని.....ఆకాశవాణి ప్రతినిధి మహదేవ్ కి వివరించారు.

---------వాయిస్ బైట్ దేవ ప్రసాద్-------

----------------------------

**KONDA LAXMAN JAYANTHI CM:**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు , తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ని ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి

సలహాదారు వేం నరేందర్ రెడ్డి , శాసన సభ్యులు  వివేక్, మైనంపల్లి రోహిత్,  శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

నల్గోండ  జిల్లా పోలీసు కార్యాలయంలో   జరిగిన కార్యక్రమంలో   జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎస్బి డీఎస్పీ రమేష్ గారు బాపూజీకొండా లక్ష్మణ్ బాపూజీ     చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు..

స్వాతంత్ర్య సమరయోధుడు ,  తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీయని  , రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్    సందీప్ కుమార్ ఝా అన్నారు.   జిల్లా  కలెక్టర్ కార్యాలయంలో   జరిగిన కార్యక్రమంలో ఆయన  కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఖమ్మం లోని లకారం ట్యాంక్ బండ్ పై గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్  పూలమాల వేసి నివాళు లర్పించారు.

మంచిర్యాల జిల్లా నస్పూర్ లో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో      కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు  ఘనంగా నిర్వహించారు.

జగిత్యాల  జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమం లో జిల్లా  అదనపు కలెక్టర్  పి. రాంబాబు  బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ , ఇతర అధికారులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

సంగారెడ్డి లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ కలెక్టర్ వల్లూరి క్రాంతీ, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

SDP/NE

PTC NLG. KMM .. SRCL , MNCL,JGL,BD KTDM, SRD 12-32

-------------------------------------

**KONDA LAXMAN JAYANTHI:**

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం పోరాట స్ఫూర్తి కి నిదర్శనం అని తెలంగాణ పద్మశాలి OFFICIALS, PROFESSOIONALS అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాచన రఘునందన్ అన్నారు. ఆయన ఈ రోజు ట్యాంక్ బండ్ వద్ద కొండ లక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

SDP/NE 12-10

-----------------------------------

**WORLD TOURISUM DAY LEAD:**

ఈరోజు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రజలను పరస్పరం అనుసంధానం చేయడం , ఆర్థిక వ్యవస్థలను పెంచడంలో పర్యాటక రంగానికి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటారు. 'పర్యాటకం, శాంతి' ఈ సంవత్సరపు ఇతివృత్తంగా

వుంది.     ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

NSD 11-37

------------------------------

**ADD TOURISUM DAY:**

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం నుంచి చంద్రుగొండ మండలం   బెండాలపాడు సమీపంలోని కనకగిరి గుట్టకు వెళ్ళే విహారయాత్ర బస్సును కలెక్టర్ జితేష్ వి పాటిల్ పచ్చ జండా ఊపి ప్రారంభించారు.  అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలో ప్రకృతి అందాలకు నెలవైన ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుతూ వాటిని ఇంకా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్లాలని  కోరారు.

PTC BD KTDM 11-36

------------------------------

**ADD TOURISUM VOICE BYTE:**

ఖమ్మం లోని లకారం  టాంక్ బండ్ వద్ద ఈ రోజు సాయంత్రం  7 గంటల నుండి 9 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి ఆకాశవాణికి  చెప్పారు.

PTC, khammam 11-39

------------------------------

**ADD TOURISUM DAY WGL VOICE BYTE:**

రాష్ట్రంలో   యువ టూరిజం క్లబ్స్   ఏర్పాటులో  వరంగల్ జిల్లా రాష్ట్రంలోనే   రెండో స్థానంలో నిలిచిందని    జిల్లా    పర్యాటక శాఖాధికారి శివాజీ     తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 434   యువ టూరిజం క్లబ్స్ ఏర్పాటు చేసినట్టు శివాజీ ఆకాశవాణికి వివరించారు.

సౌండ్ బైట్... శివాజీ పర్యాటక శాఖాధికారి

PTC WGL 11-53

---------------------------------

**అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు**

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు పురస్కరించుకొని ఈ రోజు వనపర్తి జిల్లా కేంద్రంలో మహిళా ,శిశు,వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ తాన్(ర్యాలీ)కి ముఖ్య అతిధిగా జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హాజరై ర్యాలీ నీ ప్రారంభించారు.విద్యార్థులతో స్థానిక పోలిటెక్నిక్ కళాశాల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి వయోవృద్ధుల సంరక్షణకట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేసారు. అక్టోబర్ 1 వతేది వరకు వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. PTC

-------------------------------

**BJP NADDA HYD TOUR**:

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రేపు హైదరాబాద్ రానున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ పై ఆయన పార్టీ నేతలతో సమీక్షిస్తారు. రేపు మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకొనే ఆయన మొదట సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకుంటారు.

DESK

--------------------

**HARISH RAO ON PANCHAYAT FUNDS:**

15వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధులను గ్రామ పంచాయతీలకు విడుదల చేయకపోవడం వల్ల రాష్ట్రంలో గ్రామాభివృద్ధి నిలిచిపోయిందని మాజీ మంత్రి హరీష్

రావు  ఆరోపించారు. పంచాయతీ రాజ్ చట్టాలను ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని    ఆయన  విమర్శించారు.

DESK  11-44

-------------------------------------

**PONNAM ON BC WELFARE:**

వచ్చే  ఆర్థిక సంవత్సరంలో బలహీన వర్గాల ఫెడరేషన్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని వెనుక బడిన తరగతులసంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రాష్ట్రంలో బీసీలకు  అన్యాయం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని       ,  ఆయన స్పష్టం చేశారు.

DESK

---------------------------

**KTR ON PHARMA CITY:**

హైదరాబాద్ ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల            రూపాయల    కుంభకోణం జరుగుతోందని  భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు              తారక రామారావు ఆరోపించారు. ఆయన నిన్న              సిరిసిల్లలో       విలేకరులతో మట్లాడుతూ.......ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ మాట్లాడినా      ఫ్యూచర్ సిటీ  , ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అని మాట్లాడుతున్నారని.....చివరకు న్యాయ స్థానాన్ని కూడా తప్పు దోవ పట్టిస్తున్నారని తెలిపారు.

DESK   11-42

---------------------

**MBNR SPONG IRON FACTORY HC**:

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జనా వాసాలకు దగ్గరగా ఉన్న స్పాంజ్ ఐరన్ యూనిట్‌లను ఏడాదిలోగా తరలించాలని    హైకోర్టు ప్రభుత్వాన్ని    ఆదేశించింది.

అక్కడ ఉన్న పరిశ్రమలు పర్యావరణ చట్ట నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించి రెండు నెలల్లో రిజిస్ట్రార్‌కు నివేదిక ఇవ్వాలని కాలుష్య నియంత్రణ మండలికి స్పష్టం చేసింది.

DESK 11-41

---------------------------------------

**MBBS NOTIFICATION**

ప్రభుత్వ, ప్రైవేట్ మైనారిటీ , నాన్ మైనారిటీ మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి సంబంధించి మొదటి దశ కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్‌ను కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం నిన్న విడుదల చేసింది.మొత్తం 60 ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని 5 వేలకు పైగా ఎంబీబీఎస్ సీట్లను భర్తీ చేయనున్నారు.

DESK

---------------------------------